లోలాకి కథలంటే ఇష్టం

అన్నా మాక్‌క్విన్



లోలాకి కథలంటే ఇష్టం


అన్నా మాక్‌క్విన్



బొమ్మలు:
రోసాలిండ్
బెర్డ్‌షా

శనివారాలు లోలాను వాళ్ల నాన్న
గ్రంథాలయానికి తీసుకుని వెళతాడు.







గ్రంథాలయంలో చాలా మంది ఉన్నారు,

అయితే, లోలాకి కొన్ని మంచి పుస్తకాలు దొరికాయి.

ఇంటి దగ్గర లోలా వాళ్ల
నాన్న మొదటి కథ
చదివాడు.

ఆ కథ దేవకన్య గురించి.





మరునాడు...

మెరిసే బట్టలు వేసుకుని,


కిరీటం పెట్టుకుంది లోలా.

ఆమె ఒక అందమైన దేవకన్య!

ఆదివారం రాత్రి లోలా, వాళ్ల అమ్మా రెండవ కథ చదివారు. అది ఒక అద్భుతమైన యాత్ర గురించి.

సోమవారం నాడు తన స్నేహితులను పారిస్, లాగోస్ వంటి నగరాలకి లోలా తిప్పింది.






మంగళవారం నాడు
స్నేహితుల కథని లోలా
ఎంచుకుంది.

ఆ మధ్యాహ్నం అంతా బెన్, లోలా
తమ పిల్లలతో ఆడుకున్నారు.
లోలా కాఫీ తాగింది, ఆమె పాప పళ్ల
రసం తాగింది.






మంగళవారం రాత్రి భయంకరమైన పులుల
కథను లోలా వాళ్ల అమ్మ చదివారు.



మరునాడు తన స్నేహితురాలు ఓర్లాని
తరుముతూ అడివి అంతా తిప్పింది లోలా.


బుధవారం నాడు ముసలి మాక్‌డొనాల్డ్ కథను లోలా చదివింది. మరునాడు ఆమె రైతు అయిపోయింది. లోలా వాళ్ల ఆవుకి దెబ్బ తగిలింది!






దానిని ఎలా నయం చెయ్యాలో అమ్మకి తెలుసు.

గురువారం రాత్రి లోలా, ఆమె నాన్న ఒక భవనం గురించి చదివారు.




మరునాడు లోలా ఒక ఇల్లు చేసింది. ఆమెకి ఒక సుత్తి, రంపం... నాన్న నుంచి కొంచెం సాయం అవసరమయ్యాయి.



శుక్రవారం రాత్రి మాయా చెప్పుల
గురించి లోలా వాళ్ల నాన్న ఒక కథ
చెప్పాడు. మరునాడు లోలా
వేసుకున్న చెప్పులు నిజంగానే
అద్భుతంగా ఉన్నాయి.

గ్రంథాలయానికి
వెళుతున్నప్పుడు అవి
మెరిసిపోతూ ఉన్నాయి...

...తిరిగి ఇంటికి
వెళుతున్నప్పుడు కూడా అవి
మెరిసిపోతున్నాయి.



ఒక భయంకర రాక్షసుడి కథను నాన్న
చదువుతున్నప్పుడు కూడా ఆ
చెప్పులు మెరిసిపోతున్నాయి!

రేపు లోలా ఏం
చేస్తుంది?

అయిపోయింది

